News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :305 | ఖమ్మం | మంగళవారం డిసెంబర్ 16, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## జోర్డాన్ చేరుకున్న మోదీ... 37 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని చరిత్రాత్మక పర్యటన!




వివరాలు 2లో..

- మూడు దేశాల పర్యటనలో భాగంగా జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో ప్రధానికి స్వయంగా స్వాగతం పలికిన జోర్డాన్ ప్రధాని
- ఇరు దేశాల దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన
- ఉగ్రవాద నిర్మూలన, వాణిజ్య సహకారంపై కీలక చర్చలు
- భారత్‌కు ఎరువుల సరఫరాలో జోర్డాన్ కీలక భాగస్వామి

## ఇది తమిళనాడు... ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవదు



- అహంకారం కలిగిన ఏ పార్టీకి అవకాశం రాదన్న స్టాలిన్
- అలాంటి ఏ రాజకీయ శక్తినైనా ప్రతిఘటిస్తామన్న స్టాలిన్
- బీజేపీ తమిళ ప్రజల ఆలోచనను ఎప్పటికీ అర్థం చేసుకోలేదని వ్యాఖ్య

"ఇది తమిళనాడు. ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవలేదు. అహంకారం కలిగిన ఏ పార్టీకి ఇక్కడ అవకాశం లేదు. అలాంటి ఏ రాజకీయ

వివరాలు 2లో..



# బీసీ రిజర్వేషన్ల సాధనకు కలిసి పోరాడుదాం

## అందరం ఏకమై కేంద్రంపై ఒత్తిడి తెద్దాం

- బీసీ కోటాకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పార్లమెంట్లో రాహుల్ గాంధీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టరు
- బీసీ మహా ధర్నాలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

వివరాలు 2లో..

బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ అందరూ కలిసి కేంద్రంపై పోరాటం చేద్దామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీ కోటాకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఇందులో శంకిం చాల్సిన అవసరం లేదన్నారు. శీతాకాల పార్లమెంట్లోనే బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టారు. మహేశ్ కుమార్ గౌడ్ హాజరై మాట్లా డుతూ 'కామారెడ్డి డిక్లరేషన్ లోనే బీసీ రిజర్వేషన్ల నిర్ణయం తీసుకున్నం. కోర్టు గడువు వల్ల పంచాయతీ ఎన్నికలకు వెళ్లాం. కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధిస్తుంది. బీసీ రిజర్వేషన్ల చట్ట బద్దత కోసంపోరాడుతున్న. ఇక్కడికి వ్యక్తిగతం గా రాలేదు.. పీసీసీఅధ్యక్షుతడిగా ధర్నానికి వచ్చా. ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టాలని సీఎం రేవంత్ రాహుల్ గాంధీని కోరారు. 9 షెడ్యూల్ లో చేర్చకుండా కేంద్రం తొక్కి పెడుతుంది. బీజేపీ ఎన్ని రోజులు ఆపాలనుకున్నా అది కుదరదు' అని అన్నారు.

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

## ఎక్స్'లో నెటిజన్లతో కవిత మాటామంతీ

- జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు
- గ్రామస్థాయిలో జాగృతి కమిటీలు ఏర్పాటు చేస్తామన్న కవిత
- కొత్త పార్టీ పేరుపై నెటిజన్ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం



సామాజిక తెలంగాణే తమ లక్ష్యమని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ప్రజలు సూచించిన పేరునే పార్టీకి పెడతామని తెలిపారు. సోమవారం 'ఎక్స్'లో పలువురు నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. "తెలంగాణ సాధికారత సాధించాలంటే.. మెరుగైన, నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందాలి. యువతకు ఉద్యోగాలు కల్పించడమే మా ప్రథమ ప్రాధాన్యం. ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఆ పార్టీ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఫార్మా సిటీ భూముల కోసం

వివరాలు 2లో..

## పర్యావరణ పరిరక్షణ చర్యలపై నివేదికివ్వండి

రాడార్ కేంద్రం ఏర్పాటుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు ఆదేశం



వికారాబాద్ దామగుండంలో భారత నావికాదళానికి చెందిన (ఈఎల్ఎఫ్) రాడార్ కేంద్రం ప్రాజెక్టుకు సంబంధించి అన్ని చట్ట నిబంధనల అమలుకు సంబంధించిన నివేదికను సమర్పించాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని సోమవారం హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా ఈ ప్రాజెక్టు కారణంగా అటవీ ప్రాంతానికి జరిగిన నష్టానికి

వివరాలు 2లో..

## అన్నదాతలకు రెట్టింపు ఆదాయం రావాలి

ఆ దిశగా పరిశోధనలు జరగాలి

అగ్రివర్సిటీ వీసీతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



వ్యవసాయంలో అన్నదాతల ఆదాయం రెట్టింపు అయ్యేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు కృషిచేయాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. ఆవిష్కరణలు, పరిశోధనలు, ప్రయోగ ఫలితాలు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులోకి రావాలని సూచించారు. అగ్రివర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ విద్యాసాగర్, పరీక్షల నియంత్రణాధికారి మల్లారెడ్డిలు..సోమవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి వ్యవసాయ వర్సిటీ ప్రగతి నివేదికను అందజేశారు.

వివరాలు 2లో..

## ఎస్పీ బాలుకు అసలైన నివాళి అదే

రవీంద్రభారతిలో విగ్రహావిష్కరణ

హాజరైన మాజీ గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్‌బాబు



- హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహావిష్కరణ
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- బాలు కేవలం గాయకుడే కాదు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడిన వైనం
- ఆయన గళం సంగీత దర్శకులకు ఒక అక్షయపాత్ర అని ప్రశంస
- మన భాషా సంస్కృతులను కాపాడుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని పిలుపు

వివరాలు 2లో..

## ఓడిపోయిన అభ్యర్థి ఇంటిని ట్రాక్టరుతో ఢీకొట్టిన సర్పంచి సోదరుడు





ఆరుగురికి తీవ్రగాయాలు... ఇద్దరి పరిస్థితి విషమం

ఇంటిని ఢీకొట్టిన ట్రాక్టరు

కామారెడ్డిజిల్లా ఎల్లారెడ్డి మండలం సోమార్ పేటలో సర్పంచిగా పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థి ఇంటిని... గెలిచిన అభ్యర్థి సోదరుడు ట్రాక్టరుతో ఢీకొట్టడం కలకలం రేపింది. ఈ ఘటనలో ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... రెండో విడతలో భారాస బలపరిచిన అభ్యర్థి బిట్ల బాలరాజు ఎన్నికల్లో ఓడిపోవడంతో సోమవారం ఆయనను పరామర్శించడానికి పలువురు గ్రామస్థులు వెళ్లారు.

వివరాలు 2లో..

# జోర్డాన్ చేరుకున్న మోదీ...
## 37 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని చరిత్రాత్మక పర్యటన!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల విదేశీ పర్యటనను సోమవారం ప్రారంభించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలి మజిలీగా జోర్డాన్‌లోని అమ్మాన్‌కు చేరుకున్నారు. విమానాశ్రయంలో జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ స్వయంగా మోదీకి స్వాగతం పలికి ప్రత్యేక గౌరవం కల్పించారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా జోర్డాన్ తర్వాత ఇథియోపియా, ఒమన్ దేశాలను సందర్శించనున్నారు. భారత్-జోర్డాన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యత సంతరించుకుంది. 37 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత ప్రధాని ఒకరు జోర్డాన్‌లో పూర్తిస్థాయి ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. తన రెండు రోజుల పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఇబ్న్ అల్ హుస్సేన్‌తో సమావేశమై ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. అలాగే, ప్రధాని జాఫర్ హసన్, యువరాజు అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లాతోనూ భేటీ కానున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఇరు దేశాలు పరస్పరం సహకరించుకుంటున్నాయి. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడిని జోర్డాన్ రాజు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో తిరస్కరించాలని స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కూడా బలంగా ఉన్నాయి. జోర్డాన్‌కు భారత్ మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కాగా, ద్వైపాక్షిక వాణిజ్యం 2.8 బిలియన్ డాలర్లుగా ఉంది.

ముఖ్యంగా, భారతదేశానికి అవసరమైన ఫాస్ఫేట్, పొటాష్ వంటి ఎరువుల సరఫరాలో జోర్డాన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అక్కడి ప్రవాస భారతీయులతో కూడా సమావేశం కానున్నారు. జోర్డాన్‌లో సుమారు 17,500 మంది భారతీయులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. ఇటీవల అమ్మాన్-ముంబై మధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం కావడం ఇరు దేశాల మధ్య రాకపోకలను సులభతరం చేసింది.

# ఎస్పీ బాలుకు అసలైన నివాళి అదే

: దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అనేక రంగాల్లో ప్రతిభ కనబర్చారని, స్వర సార్వభౌమత్వానికి ఆయన నిదర్శనమని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కొనియాడారు. 'ఈటీవీ'లో ప్రసారమయ్యే 'పాడుతా తీయగా' కార్యక్రమం ద్వారా ఆయన వందల మంది గాయకులను సినీ రంగానికి అందించారని చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో ఘంటసాల విగ్రహం పక్కన 7.6 అడుగుల ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో కలిసి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం 'మ్యూజిక్' సంస్థ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్పీబీతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "తెలుగు సంగీత ప్రపంచానికి ఘంటసాల, ఎస్పీబీ స్వర్ణయుగం తెచ్చారు. తెలుగు పాటకు వారు పట్టం కట్టారు. సంగీత దర్శకులు ఏది కోరుకుంటే అది ఇచ్చే అక్షయపాత్ర... బాలు గళం. ఆయన ఆలపించిన ప్రతి పాటా ఓ భావ జలపాతం. ఆయన గొంతులో నవరసాలు నాట్యమాడేవి. బాలసుబ్రహ్మణ్యం జీవితం సినీ సంగీత చరిత్రలో ఓ మైలురాయి. వేదికలపై ఆయన ప్రదర్శించిన హాస్యం, సమయస్ఫూర్తి, కలివిడితనం.. స్వర మాంత్రికుడిగానే కాకుండా మన ఇంటి మనిషిలా మార్చింది. ఈతరం గాయకులకు, సంగీత దర్శకులకు, కళాకారులకు ఆయన ఆదర్శం. సినీ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుంది" అని వెంకయ్యనాయుడు అన్నారు.

**పాటకు ఎల్లలు లేవని నిరూపించారు: మంత్రి శ్రీధర్‌బాబు**

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సంగీత ప్రపంచంలో రారాజుగా.. పాటల పల్లకిలో నెలరాజుగా.. తెలుగువారి గుండెల్లో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారని అన్నారు. అనేక భాషల్లో వేల సంఖ్యలో పాటలు పాడి.. పాటకు ఎల్లలు లేవని నిరూపించారని చెప్పారు. తరాలు మారినా ఆయన పాట నిత్యనూతనంగా తెలుగువారి హృదయాల్ని తట్టి లేపుతూనే ఉంటుందన్నారు. ఆయన గొంతులో పలికిన ప్రతి పాటలోనూ భావం, జీవం ఉట్టిపడేవని చెప్పారు. నూతన కళాకారులను ప్రోత్సహించడంలో, కొత్త పోకడలను స్వాగతించడంలో ఎప్పుడూ ముందుండేవారని పేర్కొన్నారు. సోమవారం ఆవిష్కరించుకున్నది కేవలం విగ్రహం మాత్రమే కాదని... సంగీతానికి, నిబద్ధతకు, వినయానికి ప్రతీక అని అభివర్ణించారు. కళలను ప్రోత్సహించేందుకు, కళాకారులను గౌరవించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని శ్రీధర్‌బాబు తెలిపారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ... రవీంద్రభారతిలో ఎస్పీబీ విగ్రహం ఏర్పాటు చేయడం తెలుగు ప్రజలందరికీ గౌరవమని అన్నారు. ఆయన ఎంతోమంది యువ గాయకులను పరిచయం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సతీమణి సావిత్రి, కుమారుడు ఎస్పీ చరణ్, సోదరి, గాయని ఎస్పీ శైలజ, నటుడు 'శుభలేఖ' సుధాకర్, ఇతర కుటుంబ సభ్యులు, గాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

**ఏపీలో బాలు పేరిట ఐదు కళామందిరాలు: తమన్**

సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన 'బాలుకు సుస్వరాభిషేకం' కార్యక్రమంలో సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ... ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కలిసి చర్చించినప్పుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పేరిట ఐదు అద్భుతమైన కళామందిరాలు నిర్మించేందుకు అంగీకారం తెలిపారన్నారు.

# ఇది తమిళనాడు... ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవదు

- మొదటి పేజి తరువాయి

శక్తినైనా మేం ప్రతిఘటిస్తాం" అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ లక్ష్యం తమిళనాడు అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో స్టాలిన్ పైవిధంగా మాట్లాడారు. తిరువణ్ణామలై జిల్లాలో జరిగిన పార్టీ యూత్ వింగ్ నార్త్ జోన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమిత్ షా లేదా సంఘ పరివార్ తమిళనాడులో విజయం సాధించలేరని అన్నారు. బీజేపీ తమిళ ప్రజల ఆలోచనను ఎప్పటికీ అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు. ప్రేమతో మా వద్దకు వస్తే ఆలింగనం చేసుకుంటామని, అహంకారంతో వస్తే మాత్రం తలవంచే పరిస్థితి లేదని అన్నారు. బీజేపీని నేరుగా ఎదుర్కొని ఓడిస్తామని వ్యాఖ్యానించారు. బీజేపీ వరుసగా మూడవసారి జాతీయస్థాయిలో అధికారంలోకి వచ్చిన తర్వాత మితవాద శక్తులు దూకుడుగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఈ శక్తులు ప్రజలను మోసం చేయడానికి తియ్యని అబద్ధాలు చెబుతున్నాయని విమర్శించారు. అలాంటి వారితో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బీజేపీ ఎప్పటికీ తమిళనాడులో గెలవదని స్టాలిన్ అన్నారు. అందుకే అమిత్ షా చిరాకు పడుతున్నారని పేర్కొన్నారు.

తమిళ భాషను, ప్రజలను రక్షించడంతో పాటు భారతదేశ వైవిధ్య, సమాఖ్య విలువలను కాపాడటం కూడా డీఎంకే బాధ్యత అని అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా సైద్ధాంతిక యుద్ధం చేస్తున్న ఏకైక ప్రాంతీయ పార్టీ డీఎంకే మాత్రమే అన్నారు. గెలవడానికి ఇది బీహార్ కాదని, తమిళనాడు అని వ్యాఖ్యానించారు.

# ఓడిపోయిన అభ్యర్థి ఇంటిని ట్రాక్టరుతో ఢీకొట్టిన సర్పంచి సోదరుడు

- మొదటి పేజి తరువాయి

అందరూ ఇంటి ముందు కూర్చుని మాట్లాడుతుండగా... ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుర్మ పాపయ్య సోదరుడు కుర్మ చిరంజీవి ట్రాక్టరుతో వారిపై దూసుకొచ్చి గోడను ఢీకొట్టాడు. స్థానిక మహిళలు గండి భారతి, బండమీది బాలామణి ట్రాక్టర్ టైర్ల కింద ఇరుక్కుపోగా.. శారద, సత్తవ్వ, పద్మ, అద్విత్(5)కు తీవ్ర గాయాలయ్యాయి. భారతి, బాలామణి పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్‌కు, మిగతా వారిని ఎల్లారెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వ్యవసాయ పనులకు వెళ్తుండగా ట్రాక్టరు అదుపుతప్పి వారిపైకి దూసుకెళ్లిందని పాపయ్య చెబుతున్నారు. కక్షపూరితంగానే దాడి చేశారని, ఎన్నికల అనంతరం అంతుచూస్తామంటూ ముందే హెచ్చరించారని బాలరాజు అనుచరులు ఆరోపిస్తున్నారు. ఈక్రమంలో భారాస మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, కార్యకర్తలు ఎల్లారెడ్డి-నిజాంసాగర్ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బాలరాజు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బాధ్యులను చట్టపరంగా శిక్షిస్తామని పేర్కొంటూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఓ వీడియో విడుదల చేశారు.

# పర్యావరణ పరిరక్షణ చర్యలపై నివేదికివ్వండి

- మొదటి పేజి తరువాయి

పరిహారంగా చేపట్టిన ప్రత్యామ్నాయ అటవీ పెంపకం వివరాలను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను జనవరికి వాయిదా వేసింది. రాడార్ కేంద్రం నిమిత్తం 2,900 ఎకరాల అటవీ ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడాన్ని సవాలు చేస్తూ 2020లో దామగుండం ఫారెస్ట్ ప్రొటెక్షన్ జేఏసీ పిల్ వేసింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కోర్టుకు సహాయకులుగా నియమితులైన అమికస్ క్యూరీ, సీనియర్ న్యాయవాది వివేక్ జైన్ వాదనలు వినిపిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. 1:2% అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న షరతుపై కేంద్రం మౌనం దాల్చుతోందన్నారు. అటవీ ప్రాంతం కేటాయించినప్పటికీ ఈ ప్రాంతంలో వృక్ష, జంతుజాలానికి ఎలాంటి భంగం కలిగించకూడదన్న షరతు కూడా ఉందన్నారు. కేంద్రం తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఇప్పటికే రాడార్ కేంద్రం ఏర్పాటుపై కౌంటరు దాఖలు చేశామని, నేవల్ కమాండర్ సమర్పించిన అంతర్గత నివేదికపై తమ వివరణను సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ జీవవైవిధ్య నిబంధనల ప్రకారం ప్రభుత్వం ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ సర్పంచి ఆధ్వర్యంలో ఉంటుందని, అయితే ప్రస్తుత పాలకవర్గం గడువు ముగిసినందున కొత్త సర్పంచి నేతృత్వంలో త్వరలో కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. వాదనల అనంతరం పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ... విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు కలిసి పోరాడుదాం

**50%ఎత్తివేయాల్సిందే: బీసీ జేఏసీ**

సామాజిక రిజర్వేషన్లపై దేశవ్యా ప్తంగా ఉన్న 50% పరిమితి ఎత్తి వేయాలని బీసీ సంఘాల జేఏసీనేతలు డిమాండ్ చేశారు. బీసీలకు సముచిత న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీసీల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు విల్సన్ (డీఎంకే), మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, కే. నారాయణ (సీపీఐ), వి.హనుమం తరావు, వి. శ్రీనివాస్ గౌడ్, ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల ఓబీసీ సంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

- మొదటి పేజి తరువాయి

రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతిస్తాం" అని కవిత పేర్కొన్నారు.ఒక ప్రశ్నకు సమాధానంగా.. "నేను చిరంజీవి అభిమానిని. రాంచరణ్ చాలా హంబుల్‌గా ఉంటారు" అని చెప్పారు. రాజకీయాలు కాకుండా ఏదైనా బిజినెస్‌పై దృష్టి పెట్టాలంటూ ఓ నెటిజన్ సూచించగా... "సోషల్ మీడియాలో ఇలాంటి నెగిటివిటీ చాలా ఉంటుంది. దాన్ని పట్టించుకోకుండా మంచిగా ఆలోచించాలి" అని కవిత చెప్పారు.

# అన్నదాతలకు రెట్టింపు ఆదాయం రావాలి

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. 'వాతావరణ మార్పులు, మార్కెట్ ఒడుదొడుకులతో ధరల పతనం, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టాలు ఎదుర్కొంటున్నారు. వీటికి వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిష్కారం చూపాలి. అగ్రివర్సిటీ చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం సత్ఫలితాలనిచ్చింది. అధిక ఉష్ణోగ్రతలు, భారీ వర్షాలు, కరవు, చీడపీడలను ఎదుర్కొనే విత్తన రకాలను కనిపెట్టాలి' అని సూచించారు. వర్సిటీలో పెండింగులో ఉన్న మూడు బ్యాచ్‌లకు వచ్చే ఫిబ్రవరిలో స్నాతకోత్సవం నిర్వహించి 2,800 మందికి పీహెచ్‌డీ, పీజీ, డిగ్రీ పట్టాలు ప్రదానం చేస్తామని ఈ సందర్భంగా వీసీ తెలిపారు.

# భారత కరెన్సీపై నిషేధం ఎత్తివేసిన నేపాల్




భారత్-నేపాల్ మధ్య ప్రయాణించే వారికి నేపాల్ ప్రభుత్వం శుభవార్త అందించింది. భారత కరెన్సీకి చెందిన రూ.200, రూ.500 నోట్లను తమ దేశంలోకి తీసుకురావడానికి, తీసుకెళ్లడానికి అనుమతిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం నేపాల్, భారత పౌరులిద్దరికీ వర్తిస్తుంది.కేబినెట్ సమావేశం అనంతరం ప్రభుత్వ అధికార ప్రతినిధి, సమాచార శాఖ మంత్రి జగదీశ్ ఖరేల్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) నవంబర్ 28న జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, ఇరు దేశాల పౌరులు రూ.25 వేల పరిమితి వరకు ఈ నోట్లను తమ వెంట ఉంచుకోవచ్చు.

ఈ నిర్ణయం వల్ల వైద్య చికిత్సల కోసం భారత్‌కు వచ్చే నేపాల్ పౌరులకు, అలాగే నేపాల్‌ను సందర్శించే భారత పర్యాటకులకు, యాత్రికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని నేపాల్ రాష్ట్ర బ్యాంక్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇప్పటి వరకు రూ.100 కంటే ఎక్కువ విలువైన భారత నోట్లను కలిగి ఉండటం నేపాల్‌లో చట్టవిరుద్ధం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. 2016 నవంబర్‌లో భారత్ రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసిన తర్వాత నేపాల్ కూడా ఆ నోట్ల వినియోగాన్ని నిషేధించింది. ఆ సమయంలో మార్పిడి కాని సుమారు రూ.5 కోట్ల విలువైన పాత నోట్లు ఇప్పటికీ నేపాల్ బ్యాంకింగ్ వ్యవస్థలోనే ఉన్నాయని అక్కడి సెంట్రల్ బ్యాంక్ గణాంకాలు చెబుతున్నాయి. తాజా నిర్ణయంతో సరిహద్దు ప్రాంతాల ప్రజల దైనందిన కార్యకలాపాలు సులభతరం కానున్నాయి.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ ప్రయోగించిన టర్కీ డ్రోన్.. ఢిల్లీలో ప్రదర్శన

ఈ ఏడాది మే నెలలో ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైనిక స్థావరాలు, పౌర స్థావరాలపై పాకిస్థాన్ వందలాది డ్రోన్‌లను ప్రయోగించిన విషయం విదితమే. ఈ డ్రోన్‌లను భారత సైన్యం సమర్థంగా నేలకూల్చింది. ప్రస్తుతం అందులో ఒక డ్రోన్‌ను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఢిల్లీలో ప్రదర్శనకు ఉంచారు. టర్కీ తయారు చేసిన డ్రోన్‌లను పాకిస్థాన్ ప్రయోగించగా, భారత సైన్యం వాటిని మధ్యలోనే కూల్చివేసింది. ఈ క్రమంలో ఒక డ్రోన్ శకలాలతో భారత సైన్యం దానిని పునర్నిర్మించింది. విజయ్ దివస్ సందర్భంగా ఆర్మీ చీఫ్ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో దీనిని ప్రదర్శించారు. ఈ డ్రోన్‌ను పంజాబ్‌లోని జలంధర్‌ను లక్ష్యంగా చేసుకుని లాహోర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రయోగించినట్లు అధికారులు వెల్లడించారు. 10 కిలోల పేలుడు పదార్థాలతో 2000 మీటర్ల ఎత్తులో ఎగురుతున్న దానిని మే 10న ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కూల్చివేసింది. దీని రెక్కల పొడవు దాదాపు రెండు మీటర్లు ఉంది. 170 సీసీ ఇంజిన్లతో ఈ డ్రోన్లు పనిచేస్తాయి.

## ప్రజలతోనే ఉంటా ప్రజాసేవే నాలక్ష్యం, ఆర్, సత్య గౌడ్

● 8 వ వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు, నన్ను అధిక మెజార్టీ తో గెలిపించినందుకు,



డిసెంబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో 14, 12, 2025 నాడు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పొలంపల్లి 8వ వార్డు మెంబర్గా పోటీ చేసిన నాకు అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించినందుకు వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు, నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించినందుకు మీకు ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తానని మాట ఇస్తున, పొలంపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తా అని వారు తెలిపారు, మరొకసారి నూతనంగా గెలిచిన వార్డ్ మెంబర్స్ కు గ్రామ సర్పంచ్ కు పొలంపల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు, పొలంపల్లి 8వ వార్డు మెంబర్ ర్యాపాకుల సత్య గౌడ్,

## వేములకొండ గ్రామపంచాయతీ కో ఆప్షన్ నెంబరు గా షేక్ ఇబ్రహీం ఎన్నిక.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామపంచాయతీ కో ఆప్షన్ నెంబర్ గా షేక్ ఇబ్రహీం ను గ్రామపంచాయతీ పాలకవర్గం ఎన్నుకున్నారు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన గ్రామ ప్రజలకు ఇబ్రహీం కృతజ్ఞతలు తెలిపినారు.

## భార్య సర్పంచ్ భర్త ఉపసర్పంచ్...

ప్రజాసేవే మా లక్ష్యం ప్రజలతో మమేకమైతాం...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 15,

చుంచుపల్లి మండలంలో ఆసక్తికరమైన సన్నివేశం వెంకటేశ్వర కాలనీ పంచాయతీలో చోటుచేసుకుంది. ఆదివారం డిసెంబర్ 14వ తారీఖున రెండో విడత ఎన్నికలలో ఈ అరుదైన సంఘటన చోటుచేసుకుంది.ఒకరు సర్పంచ్ బరిలో ఉన్నారంటే ఆ కుటుంబం నుంచి మరొకరు వార్డు స్థానాలకు కూడా బరిలో ఉండరు. ఇక్కడ మాత్రం భార్యాభర్తలు ఇద్దరు పోటీలో ఉండి ఇద్దరూ విజయం సాధించారు. మండలంలోని వెంకటేశ్వర కాలనీ పంచాయతీలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఎన్నికల్లో భార్య తేజవత్ సరిత నాయక్ సర్పంచ్ విజయం సాధించగా.. ఆమె భర్త తేజావత్ రతన్ నాయక్ ఉప సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు. భార్యాభర్తలిద్దరూ సర్పంచ్ ఉప సర్పంచ్ ఉండడంతో మండలంలో ఈ విషయం చర్చనీయ అంశంగా మారింది. నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మేము ముందుంటామని బిఆర్ఎస్ పార్టీ సమిష్టి కృషి తోటే ఈ విజయం సాధ్యమైందని . టిఆర్ఎస్ పార్టీ చుంచుపల్లి మండల అధ్యక్షులు ముత్యాల రాజేష్ కి జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావుకి సహకరించిన నాయకులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్.

## త్రోబాల్ లో స్టేట్ లెవెల్ కు సెలెక్ట్ అయిన మహమ్మద్ సయ్యద్ కు ఘన సన్మానం

పలమనేరు నియోజకవర్గం, పంజాని మండలం, చిన్నే పల్లి.



డిసెంబర్ 15,(సీ కే న్యూస్) ప్రతిభ ఏ మూల దాగి ఉన్నా, దాన్ని, బయటకు తీసే లక్ష్యంగా.... వారిని ప్రోత్సహించే విధంగా.... ప్రతి ఒక్కరిని, అటు చదువులో కానీ, ఇటు క్రీడల్లో కానీ, రాణిస్తున్న విద్యార్థులను సత్కరిస్తున్న పలమనేరు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు.

వివరాలు...

పంజాణి మండలం, చిన్నేపల్లి జడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్పీ మహమ్మద్ సయ్యద్ నవంబర్ నెలలో పూతలపట్టులో జరిగిన స్టేట్ లెవెల్ త్రోబాల్ కాంపిటీషన్లో విజయం సాధించి, స్టేట్ లెవెల్ కు ఎంపికైన సందర్భంగా అతనికి ఘన సన్మానం చేసిన మధుమోహన్రావు.

ఈరోజు, జడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాల యందు, మధుమోహన్రావు వెళ్లి అబ్బాయిని ఘనంగా సన్మానించడం జరిగింది. అబ్బాయి తల్లిదండ్రులు నాజీరా బేగం, నజీర్ మరియు కళాశాల హెచ్ఎం వి ఆంజనేయులు, ఎంకె రషీద్ అహ్మద్, మహమ్మద్ అలీ, పర్వేజ్ అహ్మద్ వీరి సమక్షంలో, అబ్బాయికి శాలువా కప్పి, మెమెంటో, పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది.

మధుమోహన్రావు మాట్లాడుతూ.... ప్రతిభ ఏ రూపంలో ఉన్నా, అది చదువు కావచ్చు, క్రీడలు కావచ్చు ,ఇదే విధంగా ప్రతి ఒక్కరిని సన్మానిస్తానని ,ఇప్పటికే చాలామంది పిల్లలకు ఇదేవిధంగా సన్మానం చేయడం జరిగిందని తెలియజేశారు.

కళాశాల హెచ్ఎం మాట్లాడుతూ.... అబ్బాయి ప్రతిభతో, స్టేట్ లెవెల్ కు ఎంపిక కావడం, మారుమూల గ్రామమైన చిన్నేపల్లి నుండి విద్యార్థి ప్రతిభ బయటకు రావడం సంతోషంగా ఉందని తెలియజేశారు. అబ్బాయిని ప్రోత్సహిస్తే.... మరిన్ని అద్భుతాలు చేసి చూపిస్తాడని ఈ సందర్భంగా హెచ్ఎం తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, అబ్బాయి తల్లిదండ్రులు, సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ గా భానోత్ కేస్లీ విజయం

- సమిష్టి కృషితోటే విజయం సాధించాం. వీరబాబు
- కేస్లీ మంచితనమే ఆమెను గెలిపించింది వీరబాబు
- సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు
- తెలియజేసిన నూతన సర్పంచ్ బానోత్ కేస్లీ
- పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- ఈ గెలుపు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అంకితం



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 15,చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ కేస్లీ ప్రత్యర్థులపై 227 మెజారిటీతో ఘన విజయం సాధించారు. రెండో విడత జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థులపై బానోత్ కేస్లీ సర్పంచ్ గా ఐదుగురు వార్డు నెంబర్ లుగా విజయం సాధించారు. తెలంగాణ రెవిన్యూ శాఖ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వీరబాబు బలపరిచిన కాంగ్రెస్ రుద్రంపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన బానోతు కేస్లీ సర్పంచ్ గా గెలుపొందినారు.ఈ సందర్భంగా రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ. సర్పంచ్ గా గెలుపొందిన బానోత్ కేస్లీ గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులను వార్డు నెంబర్లను అభినందించారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇక్కడ ఉన్న నాయకులు అనివార్య కారణాలవల్ల పార్టీకి దూరమయ్యారని గుమ్మడి శ్రీనివాస్ మాత్రమే పార్టీని నమ్ముకొని ఇక్కడ నిలుచున్నారని దానికి ప్రతి ఫలంగానే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా భానోత్ కేస్లీ అందరి సహకారంతో గెలుపొందారని వారన్నారు. అనంతరం గెలుపొందిన రుద్రంపూర్ కాంగ్రెస్ సర్పంచ్ బానోత్ కేస్లీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో సర్పంచ్ టికెట్ రావడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలని నాపై నమ్మకంతో రాత్రనక పగలనక చలిని సైతం లెక్కచేయకుండా నా గెలుపు కొరకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ బానోత్ కేస్లీ. ఎటువంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన అధికారులకు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన నూతన సర్పంచ్ అభ్యర్థి బానోత్ కేస్లీ రుద్రంపూర్ కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా రుద్రంపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయం ఐక్య మత్యమేనని కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ ఐక్యమత్యం తో ముందుకు వెళ్లాలని కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధిస్తామని సమిష్టి కృషి తోటే ఈ విజయం సాధించామని రాబోవు ఎంపీటీసీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నదని వారన్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బానోత్ కేస్లీ విజయానికి యూత్ కాంగ్రెస్ సహకరించారని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన రజాక్. అనంతరం నూతన సర్పంచ్ గా ఎన్నికైన బానోత్ కేస్లీని శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు. ఈ సందర్భంగా నా గెలుపులో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ వీరబాబు కోనేరు చిన్ని గోపాల్ రావు ఆళ్ల మురళి ఆకునూరి కనకరాజు నిమ్మల రాజు రవి అజిత్ ఖాన్ శ్యామ్ శంకర్ సంపత్ మాజీ ఎంపీటీసీ పరమేష్ నిమ్మల సాగర్ బాచి మట్టపర్తి రమేష్ అంతడుపుల శివ అంతడుపుల శ్రీనివాస్ కొంకటి కృష్ణ కొంకటి సత్తి మహిళా నాయకురాలు ఆకునూరి సుప్రియ రాజ్యలక్ష్మి మహిళా నాయకురాలు యూత్ కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల సర్పంచ్ గా గెలుపొందిన మంజుల నర్సింహా గౌడ్ ని సన్మానించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి కుమార్



సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా పల్లెర్ల గ్రామ బీజేపీ సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తండ మంజుల నర్సింహా గౌడ్ 517 ఓట్ల మెజార్టీతో గెలుపొందరు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కన్నెబోయిన రవికుమార్ తండ మంజుల నర్సింహా గౌడ్ ని కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు.సర్పంచ్ తండ మంజుల నర్సింహా మాట్లాడుతూ నన్ను ఓట్లు వేసి సర్పంచ్ గా గెలిపించిన పల్లెర్ల ప్రజలకు నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన బీజేపీ సిపిఐ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.గ్రామాన్ని అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

## ఎమ్మెల్యే కుంభం ను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ ఉపాధ్యక్షులు : వాకిటి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 15.యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి పద్మ అనంతరెడ్డి ఆదివారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అరూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వాకిటి పద్మా అనంతరెడ్డి బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సుక్క ముత్యాలు విజయం దుందుభి మోగించిన సందర్భంగా సోమవారం డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో అరూరు గ్రామం నుండి భారీ ర్యాలీగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసం వరకు చేరుకొని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సుక్క ముత్యాలు తో పాటు వార్డ్ మెంబర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, ఉప సర్పంచ్ గొట్టేటి సత్యనారాయణ, వార్డ్ మెంబర్లు రేఖ మచ్చ గిరి యాదవ్ కసిరబోయిన మచ్చగిరి యాదవ్ వేముల అనిల్ పులగూర్ల మచ్చ గిరి కేదారి మనిషా నరేష్ ఎలిమినేటి సురేష్, బాలరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు పంచాయతీ సిపిఐదే

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్రా నరేంద్ర కుమార్



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాతిరామ్ నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం కొత్తూరు గ్రామపంచాయతీ సిపిఐ అభ్యర్థి అక్కుల రాములు విజయాన్ని కోరుతూ ప్రచారంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్రా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులుగా ఉండటం వల్ల అనేక సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని కొత్తూరు పంచాయతీలో సింగిల్ గా సిపిఐ బరిలో ఉందని సిపిఐ అభ్యర్థి అక్కుల రాములను ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కొత్తూరు గ్రామపంచాయతీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి అక్కుల రాములు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు షేక్ నాగుల్ మీరా ,పాపకొల్లు పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గార్లపాటి వీరభద్రం రమణయ్య, శీను, కృష్ణవేణి, శివ, హుస్సేన్, సైదులు తదితరులు పాల్గొన్నారు

## మధిర నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో సర్పంచులుగా ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

- పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ
- కాంగ్రెస్ పార్టీలో బహిష్కరణల కలకలం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :మధిర నియోజకవర్గంలోసర్పంచ్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన పలు గ్రామాలకు చెందిన పలు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.దీనిలోని భాగంగా చింతకాని మండలం వందనం గ్రామ కాంగ్రెస్ శాఖ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పాశం సంజీవ రెడ్డి ఈ బహిష్కరణ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు.వందనం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసి, బీఆర్ఎస్ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన కారణంగా, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు.

నుంచే బహిష్కరణకు గురైన వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని, వారిని బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారిగా గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా గట్టి హెచ్చరిక జారీ చేసింది. బహిష్కరణకు గురైన సభ్యుల వివరాలు: పాషా %-% మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కోరిపెల్లి పున్నయ్య షేక్ మొయిన్



# ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి ఊరిని అభివృద్ధి చేస్తా





● ఆదరించండి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా..

సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం అన్నాడుపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా భూక్య ప్రసాద్ అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభి వృద్ధిలో పరుగులు పెట్టిస్తానని మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మీ సేవకుడిలా పని చేస్తానని అన్నారుపాడు సర్పంచ్ అభ్యర్థి భూక్య ప్రసాద్ అన్నారు. ఆదివారం అన్నారుపాడు గ్రామపంచాయతీ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ప్రసాద్ మాట్లాడుతూ అన్నారుపాడు గ్రామాన్ని అభివృద్ధి పథకంలో ముందుకు నడిపిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలకు రూ.2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు, గృహజ్యోతి, పేదలకు సన్న బియ్యం, చీరలు, వడ్డీ లేని రుణాలు, సన్న రకాల ధాన్యానికి బోనస్ వంటి వివిధ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అన్నారుపాడు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామానికి నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని, ప్రజల సమస్యలు రైతుల సమస్యలు యువత కు ఉపాధి కల్పించే విధంగా ముందుండి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికీ సేవకునిగా పని చేస్తానని పేర్కొన్నారు. మీ అందరికి ఎప్పుడూ ఏం అవసరం వచ్చినా మీకు మీ ఇంటి బిడ్డగా అండగా ఉంటానని గ్రామ ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మీకు అందే విధంగా పని చేస్తానని అన్నారు. తనను ఆశీర్వదించి సేవ చేసే అవకాశం కల్పించండి అంటూ కోరారు. ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలను కోరారు.

## ప్రజలే నా బలం..ప్రజల కోసమే పని చేస్తాను,

● ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి
● అనంతారం సర్పంచ్ అభ్యర్థి ఈసం ప్రవంతి

సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్తు హాతిరామ్ నాయక్ :భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలపరిధిలోని అనంతారం గ్రామంలోని ఆదివారం రాత్రి స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఈసం ప్రవంతి మాట్లాడుతూ ప్రజలే నా బలం ప్రజల వద్దకే పాలన. ఈ గ్రామ అభివృద్ధి కోసం నాకు ఒక అవకాశం కల్పించండి ప్రతి సమస్యను గ్రామంలోని గ్రామస్తుల సమక్షంలో అభివృద్ధి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉన్న గ్రామ అభివృద్ధికి నిధులు తెస్తానని గ్రామం లో సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని మంచినీటి సమస్యలను డ్రైనేజీ సమస్య విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తాను. గ్రామ ప్రజలారా నా మీద దయ ఉంచి ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి నన్ను గెలిపించాలని ఓటరు మహాశయులను పేరుపేరునా కోరుతున్నాను.

## బారి విజయం తో, తాలూకా మహాశ్వరి సాయిబాబా విజయం

● ఉప సర్పంచ్ గా పబ్బ నాగేష్ గుప్త



డిసెంబర్ 15 (సి కే న్యూస్) చేగుంట :తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చేగుంట మండలం చందాయిపెట్ గ్రామం లో ఎనిమిది మంది అభ్యర్థులు పోటీ చేయగా, చివరి వరకు ఉత్కంఠంగా సాగిన ఎన్నికల ప్రక్రియ, చివరికి 430 ఓట్లతో తమ సమీప అభ్యర్థి పైన గెలుపొందారు. 9వ వార్డ్ మెంబెర్ పబ్బ నగేష్ గుప్తా ను గ్రామ ఉపసర్పంచ్ గా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తన వెంట ఉండి,నడిపించి నన్ను విజయ పతన నిలిపినందుకు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండ, దండగా గ్రామ ప్రజలకు వారు హామీ ఇచ్చారు.

## రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చా



● ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా
● మాయ మాటలకు మోసపోవద్దు
● ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి ఊళ్లోనే ఉంటా
● గుళ్ళరేవు సర్పంచ్ అభ్యర్థి భూక్య చంద్రబాబు

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరామ్ నాయక్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లోని ఉండరేవు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్య చంద్రబాబు తన ఉంగరం గుర్తుపై గుళ్ళరేవు మరియు రాంపురం ఎలకలోడ్డు గ్రామ ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించుచున్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం సాగిస్తున్నారు గ్రామ ప్రజలను ఓట్లు అడుగుతున్నారు తనకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ నాయక్ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆశీస్సులతో గుళ్ళరేవు పంచాయితీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్నానని చెప్పడం జరిగింది గుల్లరేవు గ్రామపంచాయతీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కష్టపడి చంద్రబాబును గెలిపించుకోవాలని హితువు పలికారు కాంగ్రెస్ పార్టీతో పాటు మిత్రపక్షాల సిపిఐ తెలుగుదేశం పార్టీలు చంద్రబాబు నీ బలపరుస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సమక్షమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు సన్నబియ్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ప్రీవియస్ రైతు రుణమాఫీ ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుంది కనుక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కష్టపడి భూక్యాచంద్రబాబు ఉంగరం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నేను గతంలో సర్పంచ్ గా పోటీ చేసి కొద్ది తేడాతో ఓడిపోవడం జరిగిందని అయినా కానీ గుల్లరేవు గ్రామపంచాయతీ ప్రజలను అంటిపెట్టుకొని వాళ్ల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఉన్నానని ఈసారైనా నా వ్యక్తిత్వాన్ని గుర్తించి ఓటు వేయగలరని మనవి అంతేకాదు నాకు మాయ మాటలు రావని పైరవీలు అసలే తెలియదని పర్సెంటేజ్లు అసలే అడగనని నేనొక రైతు కుటుంబ నుంచి వచ్చానని పేదల బాధేంటో నాకు తెలుసని నా ఉంగరం గుర్తుపై ఓటేసి గెలిపిస్తే ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో గుళ్ళరేవు గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని మాటిస్తున్నాను

## ప్రొద్దుటూరు గ్రామంలో నూతన అభివృద్ధికి పనులకు శ్రీకారం ....



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :ప్రొద్దుటూరు గ్రామంలో ఆరు నెలల క్రితం ప్రొద్దుటూరు గ్రామానికి తాగునీటినీ అందించే బోరు చెడిపోయి అంద విహారంగా ఉన్నది

ప్రొద్దుటూరు గ్రామానికి నూతన సర్పంచిగా ఎన్నికైన శ్రీ మొగిలి కృష్ణయ్య అలాగే మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో సమస్యను తెలుసుకొని ప్రొద్దుటూరు గ్రామంలోని వల్లపురం మేజర్ కాల్వ దగ్గర ఉన్న బోరుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయిస్తున్న దృశ్యం ప్రొద్దుటూరు గ్రామం అభివృద్ధి పదంలో పయనిస్తుందని ఆశిద్దాం

## నూతన సర్పంచును మరియు వార్డు సభ్యులును సన్మానించిన మధిర నియోజవర్గ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తిమ్మినేనిపాలెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ సర్పంచ్ గా కొమ్ము ప్రభు 3వ వార్డు నెంబర్ గా షేక్ మీరాసాహెబ్ 7వ వార్డు నెంబర్ గా గుగ్గిళ్ళ ఆదిలక్ష్మి గెలుపొందినందుకు శాలువాలు కప్పి సన్మానించిన మధిర నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తుది విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 15,జిల్లాలో తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జూలూరుపాడు, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు, అల్లపల్లి, గుండాల, టేకులపల్లి మండలాల్లో ఎన్నికలు పూర్తిస్థాయిలో, ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి మరియు రెండవ విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. గత విడతల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తుది విడతలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు.

రేపు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ జరగనున్న నేపథ్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అల్లపల్లి మండలానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గుండాల మండలానికి టిటిడబ్ల్యుఆర్జేసీ బాలుర పాఠశాల, జూలూరుపాడు మండలానికి జెడ్పిహెచ్ఎస్, లక్ష్మీదేవిపల్లి మండలానికి ప్రశాంత్నగర్ జీపీ పరిధిలోని శ్రీరామ చంద్ర డిగ్రీ కాలేజ్ వద్ద, సుజాతనగర్ మండలానికి జిల్లా పరిషత్ హై స్కూల్, సుజాతనగర్ వద్ద, టేకులపల్లి మండలానికి గోల్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ హై స్కూల్, టేకులపల్లి వద్ద, అలాగే ఎల్లందు మండలానికి ఎస్సీసీఎల్ హై స్కూల్, ఎల్లందు వద్ద డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రేపు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఓటర్ రిజిస్టర్లు, ఎన్నికల స్టేషనరీ తదితర సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి క్రమబద్ధంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజనం, విద్యుత్, స్ట్రాంగ్ రూమ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, ఎటువంటి ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్ను కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఓటరును రిజిస్టర్తో సరిపోల్చి ధృవీకరించిన అనంతరమే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ను తప్పనిసరిగా అమలు చేసి, వీడియో కెమెరాల ద్వారా బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించేందుకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి, నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం సురక్షితంగా తరలించాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ పేపర్లను స్ట్రాంగ్ రూమ్లో మాత్రమే భద్రపరచాలని, ఎటువంటి నిర్లక్ష్యం వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి భోజనం, తాగునీరు, రవాణా తదితర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తుది విడత పంచాయతీ ఎన్నికలు పూర్తిగా విజయవంతమయ్యేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.

## వైద్య చికిత్సల కోసం వసుధ ఆర్థిక చేయూత...





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 15,అనారోగ్యంతో వైద్య చికిత్సలు పొందుతున్న వారికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందజేసింది. బూర్గంపాడు మండలం గౌతమీపురం కు చెందిన హుస్సేన్ బి, భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు తమకు వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన వెంకట రామరాజును అభ్యర్థించారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన వారు ఇరువురికి ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీ నివాసరాజు ను కోరారు. ఈ నేపథ్యంలో బూర్గంపాడు మండలం గౌతమి పురంకు చెందిన హుస్సేన్ బి కి పదివేల రూపాయలను భద్రాచలంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. అలాగే భద్రాచలం కు చెందిన వెంకటేశ్వర్లు కు వైద్య చికిత్స కోసం ఆయన సతీమణి నాగలక్ష్మి కి రూ 5000 భద్రాద్రి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రవీంద్రనాథ్ అందజేశారు.

# ఓట్లు మావి - సీట్లు మీవి...

- ఊపు మీద ఉన్న ఉంగరం....
- చివరిరోజు కథం తొక్కిన గొల్లగూడెం గ్రామ ప్రజలు....
- క్రియా శీలకంగా వ్యవహరించిన నారపోగు వెంకట్, కాపా వెంకటేశ్వరరావు,దుండేటి కేశవరెడ్డి...





తల్లాడ, డిసెంబర్ 15 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)::: తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామ పంచాయితీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కోదూరు ఉమాదేవి, కోదూరు వీర కృష్ణ,గ్రామంలో విస్తృత ప్రచారం చేశారు, ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నారా పోగు వెంకట్ తనదైన శైలిలో ఓటర్ మహాశీలను తన ప్రసంగంతో హొరెత్తించాడు, ప్రసంగంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఐదున్నర కోట్ల విలువైన చెక్ డ్యామ్ ను, సైతం వారి సొంత ప్రయోజనాల కోసం కొంతమంది గ్రామ నాయకులు అడ్డుపడ్డారు, అయినప్పటికీ గ్రామానికి స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, సీసీ రోడ్లు, ఎస్సీ కమ్యూనిటీ హాలును కూడా గ్రామానికి తీసుకొచ్చిన ఘనత నా హయాంలోనే అంటూ, గ్రామ అభివృద్ధిలో భాగంగా వీరకృష్ణన్న తనదైన శైలిలో తన పాత్రను పోషించాడు. అలాంటి మంచి వ్యక్తి, సతీమణి కోదూరు ఉమాదేవి గ్రామ సర్పంచ్ బరిలో ఉన్నారు కనుక ఒక్కసారి అవకాశం ఇచ్చి మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకొస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.

జనం నుంచి మంచి స్పందన...

ఇండిపెండెంట్ అభ్యర్థి కోదూరు ఉమాదేవి గ్రామంలో ఉన్న అన్ని వార్డులలో జనం నుంచి మంచి స్పందన వచ్చింది రోడ్ షోకు అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి నీరాజనం పలికారు, పెద్ద ఎత్తున ప్రజలు ఉంగరం గుర్తుకే ఓటేద్దాం అంటూ నినాదాలు చేయటంతో గొల్లగూడెం గ్రామం దద్దరిల్లింది, ఈనెల17వ తారీఖున జరగబోతున్న ఎన్నికలలో అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి కోదూరు ఉమాదేవిని అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ఇండిపెండెంట్ శ్రేణులు గ్రామ ప్రజలు ధీమా వ్యక్తం చేశారు.

ఈ రోడ్ షోలో కోదూరు వీర కృష్ణ, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, కాపా వెంకటేశ్వరరావు, దుండేటి కేశవరెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్, వ్యాఖ్యాతగా ఐఏఎస్ అకాడమీ అధినేత ఇలసాగరపు అభిరామ్, తల్లాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు, ఇశ్నేపల్లి వీరయ్య, లక్ష్మణరావు, ఇస్నేపల్లి ప్రసాద్, ఇస్నెపల్లి రాజశేఖర్,తోటపల్లి కృష్ణ, గొల్లమందల అంజి, తోటపల్లి ప్రవీణ్, నాగన్న, పుల్లారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముక్కోటి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలి



- భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పటేల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 15,ఈనెల 29, 30 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామీ వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులందరి సహకారముతో అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ముక్కోటి మహోత్సవ పర్యవేక్షణ, బందోబస్తు ఏర్పాట్లు రెవెన్యూ, పోలీస్ శాఖ సమన్వయంతో చేయడం జరుగుతుందని, లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించామని అన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారులను అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వాణ ఎంపీడీవో తాసిల్దార్ చూసుకోవాలని, దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా డిఇ డబ్ల్యు ఎస్, పబ్లిక్ హెల్త్ శాఖ వారు చూసుకోవాలని, భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను, ఎవరైనా భక్తులు తప్పిపోతే తెలియజేసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఐ ఎన్ డి పి ఆర్ శాఖ వారికి ఆదేశించారు. ఆర్టీసీ తరఫున వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ తరఫున పర్ణశాల మరియు భద్రాచలంలో మొబైల్ టీమ్లు పర్యవేక్షణతో పాటు అంబులెన్సులు ఏరియా ఆసుపత్రిలో పది బెడ్లు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని డి ఎం హెచ్ ఓ కు ఆదేశించారు. భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు, భద్రాచలం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుచుటకు గాను గత సంవత్సరం ఏర్పాట్లు చేసిన మాదిరిగానే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు అలాగే ఏరు ఫెస్టివల్ కు సంబంధించిన పనులు రేపటినుండి ప్రారంభించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్నందున ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలం యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఇప్పటికే గోడపత్రి కలను పంపిణీ చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా భక్తులు అధిక సంఖ్యలో రావచ్చని, భద్రాచలాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి పరుచుట కు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలోని బొజ్జగుప్ప గ్రామాన్ని పర్యాటకులు సందర్శించి గిరిజనుల యొక్క సాంప్రదాయం కట్టడాలు, పర్యాటకులు ఆహ్లాదకరంగా గడపడానికి వివిధ రకాల సాంప్రదాయమైన ఇండ్లు, అదేవిధంగా అదేవిధంగా గోదావరిలో పుట్టి ప్రయాణం చేయడానికి సంబంధిత ఈతగాళ్లకు ఈనెల 22, 23 తేదీలలో ప్రత్యేక శిక్షణ అందించాలని, తెప్పోత్సవ మహోత్సవం తిలకించడాని కి వచ్చే భక్తులకు కానీ, ప్రజలకు కానీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో శ్రవణ్ కుమార్, ఎస్ ఎస్ ఆర్ డి ఈ ఈ రవీంద్రనాథ్, ఇరిగేషన్ ఏఈ శ్యామ్, ఏడీఎం హెచ్ ఓ సైదులు, విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్, ఆర్ అండ్ బి డి సతీష్, మధ్య శాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్,వివిధ శాఖల డివిజన్ అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ ఇవ్వండి....



- గోపాలపేట పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా విద్యావంతురాలు సుధారాణి...
- గ్రామంలో భర్త చేసిన అభివృద్ధి పనిలే లక్ష్యంగా ముందడుగు..

తల్లాడ, డిసెంబర్ 9 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):: మండల పరిధిలోని గోపాలపేట, నరసింహారావు పేట గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తేళ వెంకట్ సతీమణి సుధారాణి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తనదైన శైలిలో ఉంగరం గుర్తుతో ఎన్నికలు సిద్ధమయ్యారు, ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక రెండేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే మట్ట రాగమయి, సహకారంతో గ్రామంలో ఎన్నో కార్యక్రమాలు చేశారని. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీల పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి ,ఇందిరమ్మ చీరల పంపిణీ లబ్ధిదారులకు అందాయని తెలియపరిచారు. అలాగే గ్రామంలో ఎస్సీ బీసీ కాలనీలో స్మశాన వాటికలకు సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే మట్టా రాగమై ఆశీస్సులతోనే గోపాల్పేట నరసరావుపేట గ్రామ పంచాయతీ గ్రామ నాయకుల సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేసి కృషి చేస్తానని

గ్రామ సర్పంచిగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రత్యార్థులకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే మట్టా రాగమయి.





- అవకాశవాద రాజకీయాలకు చరమగీతం పాడండి
- ఊపు మీదున్న ఉంగరం గుర్తు.
- అన్నారు గూడెంలో
- విస్తృత ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

తల్లాడ డిసెంబర్ 15లిసీకే న్యూస్ ప్రతినిది విజయ్: ప్రతిపక్షా బిఆర్ఎస్ పార్టీలు అధికారం కోసం అవకాశ వాద రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని వారి కుట్రలను విజ్ఞులైన ఓటర్లు గమనించాలని. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విమర్శించారు. ఆదివారం నాడు తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుడ్ల కిసింది విజయాన్ని కాంక్షిస్తూ ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు రాష్ట్రంలో అధికారం మనదే గ్రామాన్ని అభివృద్ధి పరిచింది మనమే అభివృద్ధి పరచబోయేది మనమే. బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రాజకీయాలు చేస్తూ మరోపక్క గ్రామాల్లో చట్టపట్టాలు వేసుకొని పొత్తులు పెట్టుకొని నిత్యం ప్రజా సమస్యల కొరకు పోరాడే కాంగ్రెస్ పార్టీని ఓడించాలని కుటీల యత్నాలు చేస్తున్నాయని వారి కుట్రలను చెప్పి కొట్టాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది మూడు పార్టీలు కలిసి కాంగ్రెస్ ను ఓడించడం కొరకు అనైతిక పొత్తులకు తెర తీశారని విలువలను గాలికి వదిలేసి అధికారం కోసం అంగలు చేస్తున్నారని ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు సామాన్య, పేద, మధ్యతరగతి రైతంగం పక్షాన నిలబడి పోరాడుతుందని ఆమె అన్నారు మహాకూటమిని అవకాశవాద రాజకీయాలు ప్రజలంతా గమనిస్తున్నారని. ఈ నెల 17 జరగబోయే ఎన్నికల్లో వారి అవకాశవాద రాజకీయాలకు ముగింపు పలకనున్నారని ఆమె అన్నారు. అదేవిధంగా గ్రామానికి నిధులు ఇవ్వటానికి నేను సిద్ధంగా ఉన్నాను మీరు సిద్ధంగా ఉన్నారా అని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు డ్రైనేజ్ వ్యవస్థ. సీసీ రోడ్ల సమస్య. ఎస్సీ కాలనీ స్మశాన వాటిక. తీర్చడానికి నేను ముందుంటాను అన్నారు. అదేవిధంగా ఇంతకుముందే గ్రామానికి ఇందిరమ్మ 40 ఇండ్లు ఇవ్వటం జరిగింది. గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఈ గ్రామానికి మరో 350 ఇండ్లు ఇవ్వటానికి సమూహంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలియపరిచారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గొడ్ల కిసింది, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, మాజీ సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ విడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్,, మండల పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, మండల నాయకులు జక్కంపూడి కిషోర్,లోకల్ కేవీ, గ్రామ నాయకులు రావుల గోపి గౌడ్, గొడ్ల కృష్ణ కార్యకర్తలు బొంతు వేణు, రాకేష్, కొంగల లక్ష్మయ్య,కొంగల నర్సింహా రావు, గొడ్ల వేలాద్రి, గొడ్ల ప్రసాద్, నరేష్ మహేష్,కొంగల బాబు రావు,ఇండ్ల రంగా, ఇస్సాకు,దుగ్గిన్ని గోపయ్య, కాటయ్య, సాగర్,వేముల రామారావు ప్రజలు భారీ గా పాల్గొన్నారు

## అనారోగ్యంతో మనస్థాపం చెంది మహిళ ఆత్మహత్య



డిసెంబర్ 15 (సీ కే న్యూస్) చేగుంట:మెదక్ జిల్లా చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామానికి చెందిన చింతాకుల యశోద (38) గత కొన్ని రోజుల నుంచి మూర్చ వ్యాధితో బాధపడుతూ ఉండగా ఆస్పత్రిలో చూపించిన తగ్గడం లేదని మనస్థాపము చెంది తేదీ 10. నాడు తన వ్యవసాయ పొలం వద్ద ఏదో గుర్తు తెలియని పురుగుమందు తాగింది , ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రామయంపేట్ ఆస్పత్రికి తరలించారు,చికిత్స పొందుతూ సోమవారం నాడు ఆసుపత్రి లో మరణించింది ఇట్టి విషయములో మృతురాలి తల్లి ఇక్కిరి నర్సమ్మ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

# ప్రజలకు సేవ చేసే వారినే సర్పంచులుగా ఎన్నుకోండి..

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి..



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, డిసెంబర్ 15, సి కే న్యూస్**గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే వారినే సర్పంచులుగా ఎన్నుకోవాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఆశీర్వదించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. సంస్థాగత ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి అబ్దుల్లాపూర్‌మెట్టు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండి చెరువు, లష్కర్‌గూడ, అనాజ్‌పూర్, మజీద్‌పూర్, జాఫర్‌గూడ, బండరావిరాళ, చిన్న రావిరాల, కావాడిపల్లి, బలిజగూడ గ్రామాల్లో పర్యటించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీలోనే ఉందని పేర్కొన్నారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

## సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ కు ఘనంగా సన్మానం

- సిద్ధు కాంగ్రెస్ పార్టీ నాయకులు దన్నూర గ్రామం



**టేక్మాల్ సి కే న్యూస్:**జిల్లాలోని కుసంగి గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ మొదటి విడత ఎన్నికలలో మెజారిటీతో కుసంగి సర్పంచ్ గా గెలిచిన కాదులూరు సంగమేశ్వర గౌడ్ ను ఆత్మీయ సోదరులు మిత్రులు కలిసి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు మరింత సేవ చేస్తూ గ్రామాన్ని మండలంలోనే బెస్ట్ సర్పంచ్ గా కొనసాగాలని కుసంగి సర్పంచ్లు గెలవడం మా అదృష్టమని కోటి మిత్రులు అన్నారు ఈ క్రమంలో ఉప సర్పంచ్ సుబ్బారావు, ధనురా కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దు, వెంకట్ గౌడ్, అనిల్ గౌడ్, తదితరులు ఘనంగా సన్మానించారు.

## ఖాదీ బోర్డు గన్ లేఔట్‌లో కార్పొరేటర్ కళ్లెం పర్యటన...

కాలనీవాసుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ...



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ సి కే న్యూస్:**హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం డివిజన్‌లోని ఖాదీ బోర్డు గన్ లేఔట్‌లో పర్యటించారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, తమ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ సదుపాయం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అదేవిధంగా సరిపడా విద్యుత్ దీపాలు లేక రాత్రి వేళల్లో సమస్యలు ఏర్పడుతున్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, వెంటనే అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సంబంధిత అధికారులతో సమీక్షించి, వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు చేపడతామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు సునీత, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పరమేష్ గౌడ్, జిల్లాల సుధాకర్ రెడ్డి, రాము, నవీన్, మహేష్, నరేందర్ రెడ్డి, హయత్‌నగర్ బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట పట్టణ ప్రజలకు ఎల్లప్పుడు మీతో ఉంటా,

దుంపల, రమ్య డిస్ రాజు

**డిసెంబర్ 15 (సి కే న్యూస్) చేగుంట:**రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో చేగుంట బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చేగుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందిన దుంపల రమ్య రాజు తన స్వగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తను ఓటమి చెందిన తనపై చేగుంట పట్టణ ప్రజలు చూపిన అపారమైన,ఆదరణకు,నా హృదయపూర్వక కృతజ్ఞతలు వారు తెలిపారు.

ఈ ఎన్నికల్లో తాను అత్యధిక ఓట్లు సాధించి, గెలుపుకు అతి సమీపంలో చేరుకున్నప్పటికీ స్వల్ప తేడాతో వెనకబడినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, ప్రజలు చూపిన విశ్వాసాన్ని, మద్దతును తాను నైతిక విజయంగా భావిస్తున్నట్లు వెల్లడించారు.

గ్రామ ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తూ, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, రాజకీయాలకు అతీతంగా చేగుంట గ్రామ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

ప్రస్తుత పాలక వర్గంతో కలిసి గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తూ, వారు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టో అమలు అయ్యేలా బాధ్యతాయుతంగా పనిచేస్తానని అన్నారు. మద్దతిచ్చిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని తెలిపారు.

గ్రామ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల ప్రేమ, ఆశీర్వాదం తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకమని ఈ సందర్భంగా దుంపల రమ్య రాజు, పేర్కొన్నారు,



# బస్వాపురం గ్రామపంచాయతీ ఏకగ్రీవం..

**గ్రామానికి సేవ చేయటమే నా లక్ష్యం.**

**తల్లాడ, డిసెంబర్ 15( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):::** తల్లాడ మండలం బస్వాపురం గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థి పాశం హైమావతి నీ సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి హైమావతి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కలిసి నా మీద ఉంచిన నమ్మకానికి అన్నివేళలా అభివృద్ధికై తోడ్పడతానని తెలియజేశారు, గ్రామంలో ఏ సమస్య ఉన్న సమస్యను పరిష్కరించే విధంగా గ్రామాన్ని ప్రగతి పథంలో ఉంచేందుకు తోడ్పడుతానని తెలియజేశారు.



# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజావాణికి 107 దరఖాస్తులు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీ కే న్యూస్ ప్రతినిధి,**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (107) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# టియుజేఏసి ఉద్యమకారుల అరెస్ట్ అప్రజాస్వామికం



**ఇఫ్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి డిమాండ్.**

**( మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సీ కే న్యూస్ ప్రతినిధి,**ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని తెలంగాణలో ఆవిష్కరించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో, శాంతియుతంగా హైదరాబాద్ టాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్(టియుజేఏసి) కమిటీ నాయకులను, కార్యకర్తలను అక్రమ అరెస్టుకు గురిచేయడం అప్రజాస్వామిక చర్య అని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కన్వీనర్ షేక్ షావలి సోమవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. 2025, డిసెంబర్-15 సోమవారం న టియుజేఏసి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కార్మిక, మహిళా, కవులు, కళాకారులు, విద్యార్థులు, మేదావులు పెద్ద ఎత్తున సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం రవీంద్ర భారతిలో చేపట్టబోతున్న బాలసుబ్రహ్మణ్యం విగ్రహ ఆవిష్కరణను వెంటనే విరమించుకొని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వారిపై ప్రభుత్వ పోలీసులు అనుసరించిన చర్యలు తెలంగాణ ఉద్యమ కారుల సహనాన్ని రెచ్చగొట్టడమేనని షేక్ షావలి గుర్తుచేశారు. కొట్లాడి తెచ్చిన తెలంగాణలో తెలంగాణ కీర్తి, ఖ్యాతిని విస్తరింప చేసిన ఎందరో సిని ప్రముఖులు ఉన్నారని, వారిని విస్మరించి, తెలంగాణ పాటను పాడడానికి అంగీకరించని వ్యక్తి యొక్క విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయడం, తెలంగాణ ప్రజలకే అవమానం అని అంటున్న ఉద్యమ కారుల ప్రతిపాదనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తిరస్కరించడం సరైనది కాదని అన్నారు. ఎందరో ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో తెలంగాణ వ్యతిరేకుల విగ్రహాల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న టియుజేఏసి ఉద్యమ కారుల డిమాండ్ ను ప్రజాస్వామికంగా ఆలోచించేలా చూడాలని కోరారు. బీఆర్ఎస్ ను కాదని, కాంగ్రెస్ కు అధికారాన్ని కట్టబెట్టడమే గాకుండా, ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బహిరంగ మద్దతు తెల్పిన టియుజేఏసి శ్రేణులపై పోలీసు నిర్భందాలు తగవని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి షేక్ షావలి సూచించారు.


రష్మిక మందన్న స్టైల్ లుక్

# పిక్‌టాక్ : ఇదేం డ్రెస్ మేడం భలే ఉందే..!

తెలుగు ప్రేక్షకులకు 'తడాఖా' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ ఆండ్రియా జెరిమియా. ఈమె మల్టీ ట్యాలెంటెడ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈమె నటిగా ఎంట్రీ ఇవ్వడానికి ముందే ప్లే బ్యాక్ సింగర్‌గా చేసింది. తన గొంతుతో ఎంతో మంది హీరోయిన్స్ పాత్రలకు ప్రాణం పోసింది. పాట, మాట ఏదైనా ఆండ్రియా అదరగొట్టింది. నటిగా 2007లో పచ్చైకిలి ముత్తుచారం అనే తమిళ సినిమాతో నటిగా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే నటిగానూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. మొదటి సినిమాతోనే ఇంతటి ప్రతిభ కనబర్చిన ఆండ్రియాకు దక్కిన ప్రశంసల గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఆండ్రియా ముందు ముందు మరిన్ని సినిమాలు చేస్తుందని అప్పుడే అనుకున్నారు. అన్నట్లుగానే తమిళ్ తో పాటు ఇతర భాషల్లోనూ ఆండ్రియా వరుస సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకుంది.

**వరుస తమిళ్ సినిమాలతో ఆండ్రియా జెరిమియా**

తడాఖా సినిమా తర్వాత తెలుగులో వచ్చిన ఆఫర్లను సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చిన ఆండ్రియా వరుసగా తమిళ సినిమాలను మాత్రమే చేస్తూ వచ్చింది. అప్పుడప్పుడు హిందీ, మలయాళ సినిమాలను సైతం చేసింది. చాలా ఏళ్ల తర్వాత తెలుగులో సైంధవ్ సినిమాను చేసిన విషయం తెల్సిందే. వెంకటేష్ హీరోగా వచ్చిన ఆ సినిమాలో ఆండ్రియా పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత లేదు. దాంతో ఆమె మళ్లీ తెలుగులో కనిపించలేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 18 ఏళ్లు అవుతున్నా ఇప్పటికే చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈమె నాలుగు తమిళ సినిమాలు చేస్తోంది. అవన్నీ కూడా వివిధ దశల్లో ఉన్నాయి. వచ్చే ఏడాదిలో కనీసం మూడు సినిమాలతో అయినా ఆండ్రియా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాదిలో ఈమె ఒక్క సినిమాను కూడా విడుదల చేయలేక పోయింది.

**సోషల్ మీడియాలో ఆండ్రియా అందాల షో**

సినిమాలు లేకున్నా సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా వైరల్ అవుతూనే ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నా యి. సాధారణంగానే ఆండ్రియా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆ ఫోటోలు ఎప్పుడూ నెట్టింట వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి అంతకు మించి అన్నట్లుగా థైస్ అందాలను చూపిస్తూ విభిన్నమైన ఔట్ ఫిట్ లో ఆండ్రియా చూపు తిప్పనివ్వడం లేదు. చాలా మంది నెటిజన్స్ ఇదేం డ్రెస్ మేడం భలే ఉంది అంటూ ఆమె షో ను తెగ ఎంజాయ్ చేస్తున్నారు. సెలబ్రిటీలు ఇలాంటి విభిన్నమైన ఔట్ ఫిట్ లను ధరిస్తేనే కదా జనాలు చూసేది అంటూ కొందరు



ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. ఆండ్రియా ఈ అందాల షో ను కొందరు ఎప్పటిలాగే ట్రోల్ చేయడం మొదలు పెట్టారు.

**చిన్నప్పటి నుంచే ఆండ్రియా స్టేజ్ షో లు**

ఆండ్రియా తమిళనాడులోని అరక్కోణంలోని ఒక ఆంగ్లో ఇండియన్ కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి మద్రాస్ హైకోర్ట్‌లో న్యాయవాది. చెన్నైలోని పెరంబూరులోని సెయింట్ జోసెఫ్స్ ఆంగ్లో ఇండియన్ కాలేజీ నుంచి డిగ్రీని తీసుకుంది. ఆండ్రియా ఎనిమిది ఏళ్ల వయసులోనే క్లాసికల్ పియానో నేర్చుకుంది. 10 ఏళ్ల వయసులో యంగ్ స్టార్స్ అనే జాక్సన్ ఫైవ్ స్టైల్ టీంలో భాగం అయ్యి స్టేజ్ షో లు ఇచ్చింది. థియేటర్ ఆర్టిస్టుగానూ ఆండ్రియా చేసింది. నాటకాలు వేయడం ద్వారా నటనలో ప్రావిణ్యం సొంతం చేసుకుంది. స్టేజ్ షో లు చేయడంతో పాటు, పలు కార్యక్రమాల్లో ఆండ్రియా పాడటం వల్ల మంచి గుర్తింపు దక్కించుకుంది. నటిగానే కాకుండా ఇప్పటికీ ఈమెను సింగర్‌గా చాలా మంది చూస్తూ ఉంటారు. ఆమె పాటలను ఇష్టపడే వారు చాలా మంది ఉంటారు.


సయీ మంజ్రేకర్ బాలీవుడ్ ఆకర్షణతో యువత సొగసును మిళితం చేస్తోంది

# స్టార్ భార్యతో యంగ్ హీరో రొమాన్స్...!



సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ పెళ్లి తర్వాత సినిమాలను తగ్గిస్తారు, కొందరు గ్లామర్ డోస్ తగ్గిస్తారు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లో పెళ్లి తర్వాత గ్లామర్ డోస్ పెంచిన హీరోయిన్స్ సైతం ఉన్నారు. అయితే సౌత్‌లో మాత్రం అలా లేదు. టాలీవుడ్, కోలీవుడ్‌లో నటిస్తున్న హీరోయిన్స్ పెళ్లి అయిన తర్వాత అదే తీరున సినిమాలు చేయడం మనం చూస్తున్నాం. ఒక హీరోయిన్ పెళ్లి అయిన వెంటనే సినిమాలు మానేయడం అనేది ఇప్పుడు లేదు. వారి ఇమేజ్‌కి తగ్గట్లుగా సినిమాలు చేయడం మనం చూస్తూనే ఉన్నాం. మలయాళ స్టార్ నటుడు ఫహద్ ఫాసిల్ భార్య నజ్రియా నజీమ్ అనే విషయం తెల్సిందే. హీరోయిన్‌గా ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా ఇప్పటికీ వరుస సినిమాలు చేస్తూనే ఉంది. ఆ మధ్య కొన్ని లేడీ ఓరియంటెడ్ సినిమాలను ఈ అమ్మడు చేసిన విషయం తెల్సిందే.

**ఫహద్ ఫాసిల్ భార్య నజ్రియా నజీమ్..**

ఒక వైపు ఫహద్ వరుసగా సినిమాలు చేస్తూ ఉంటే, నజ్రియా సినిమాలను తగ్గించింది అంటూ ఆ మధ్య కొందరు విమర్శలు చేశారు. ఇప్పుడు ఆ విమర్శలను తిప్పి కొట్టే విధంగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను చేసేందుకు ఈమె రెడీ అవుతుందనే వార్తలు వస్తున్నాయి. అందులో కొన్ని రొమాంటిక్ కమర్షియల్ రోల్స్ సైతం ఉండబోతున్నాయి అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. మలయాళ సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం యంగ్ హీరో టోవినో థామస్ కు జోడీగా నజ్రియా నటించబోతుందని, వీరిద్దరి కాంబోలో ఒక రొమాంటిక్ ఎంటర్‌టైనర్ రూపొందబోతుంది అనే వార్తలు వస్తున్నాయి. అధికారికంగా ప్రకటన రానప్పటికీ మలయాళ మీడియాలో ఈ వార్తలు ప్రముఖంగా వస్తున్నాయి. ప్రస్తుతం నజ్రియా చేస్తున్న సినిమాల తర్వాత ఈ సినిమాను కమిట్ అవ్వబోతుందని అంటున్నారు.

**టోవినో థామస్‌కి జోడీగా నజ్రియా**

మలయాళంతో పాటు పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు దక్కించుకున్న యంగ్ హీరో టోవినో థామస్. ఈయన నటించిన సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నాయి. అందుకే ఈయన సినిమాలకు మంచి స్పందన వస్తుంది. తెలుగులోనూ మంచి గుర్తింపు ఉన్న నజ్రియా మరియు టోవినో కలిసి నటించబోతున్న నేపథ్యంలో ఖచ్చితంగా పాన్ ఇండియా రేంజ్‌లో అంచనాలు పెంచే అవకాశాలు ఉన్నాయి. ఆకట్టుకునే విధంగా ఈ జంట ఉంటుందని ఇప్పటి నుంచే టాక్ మొదలు అయింది. ప్రస్తుతానికి సినిమా యూనిట్ సభ్యుల నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కానీ మలయాళ సినిమా వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం వచ్చే ఏడాదిలో వీరి కాంబో మూవీ ఉంటుందని తెలుస్తోంది.

**అంటే సుందరానికి..**

ముహ్సిన్ పరారి దర్శకత్వంలో ఈ సినిమాను ఏవీఏ ప్రొడక్షన్స్‌లో ప్రముఖ నిర్మాత నిర్మించేందుకు రెడీ అవుతున్నారు. టైటిల్‌ను ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. స్క్రిప్ట్ వర్క్ దాదాపుగా పూర్తి అయ్యాయి అని, షూటింగ్ ప్రారంభంకు ఏర్పాట్లు చేస్తున్నారు. సినిమాను అధికారికంగా ప్రకటించారు. కానీ కాస్టింగ్ గురించిన క్లారిటీ కోసం అంతా ఎదురు చూస్తున్నారు. ఆకట్టుకునే కథ, కథనంతో సినిమాను రూపొందిస్తున్నారు. అంతే కాకుండా నజ్రియా, టోవినో కాంబో సీన్స్ తప్పకుండా అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా ఉంటాయి అనే విశ్వాసంను ప్రతి ఒక్కరూ వ్యక్తం చేస్తున్నారు. ఈ కాంబో కోసం ఎదురు చూస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఫహద్ తెలుగులో పుష్ప సినిమాతో ప్రేక్షకులకు దగ్గర అయ్యాడు. మరిన్ని సినిమాలు ఈయన చేయాలని తెలుగు ప్రేక్షకులు కోరుతున్నారు. ఫహద్ సైతం మంచి పాత్రలు వస్తే తప్పకుండా చేస్తాను అంటున్నాడు. నజ్రియా తెలుగులో అంటే సుందరానికి సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత కొన్ని ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. మళ్లీ ఈమె తెలుగులో ఎప్పుడు ఎంట్రీ ఇస్తుందో చూడాలి.